జై శ్రీమన్నారాయణ !







భీమవరం పట్టణంలో

పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో...!

# ఆచార్యవరివస్య

# గోపాలోపాయన పురస్కార ప్రదాన శుభాహ్వానము

**తేది:** 3.2.2016 సా॥ 6.30గం॥ నుండి
శ్రీశ్రీశ్రీ స్వామివారి అనుగ్రహభాషణం.
4.2.2016 ఉ॥ 10.00గం॥ నుండి
పురస్కార ప్రదాన కార్యక్రమం

**వేదిక:** శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం
ఎ.ఎస్.ఆర్. నగర్, భీమవరం,
ప.గో. జిల్లా, ఆం.ప్ర.

**యతీశాన మతం యస్య సమ్మతం పరమం మతమ్। తత్ప్రతిష్ఠాన నిష్ఠేద్యాః గోపాలార్య సుదేశికాః ॥**

**ప్రియ భగవద్బంధువులారా!**

'హర్తుం తమః సదసతీ చ వివేక్తు మీశో మానం ప్రదీపమివ కారుణికో దదాతి ॥' అని ఆచార్య శ్రీసూక్తి. మనలోని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి మనకు మంచిచెడుల వివేచనం కలగడానికి పరమకృపాళువవైన శ్రియఃపతి ప్రమాణభూతమైన శాస్త్రాన్ని ప్రదీపంగా అనుగ్రహిస్తాడట. ఆ శాస్త్ర దీపాన్ని తమ హృదయాలలో వెలిగించుకొని లోకానికి వెలుగునిచ్చే మహానుభావులే మన పూర్వాచార్యులు. వారు నిర్మత్సరంగా, సర్వోజ్జీవకమని విశ్వసించి వేసిన సంప్రదాయమార్గమే మనకు సర్వథా అనుసరణీయం. భగవద్రామానుజముని కటాక్షించిన సర్వశ్రేయోమార్గాన్ని లోకానికి అప్రతిహతంగా అందింపనుద్యమించిన మన **శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారికి** అసహాయసహాయులై వారి సంప్రదాయమార్గాన్ని మనందరకు సులభప్రవేశ్యంచేసిన మహనీయులు **శ్రీ ఉ॥వే॥ శ్రీమాన్ తె.కం. గోపాలాచార్యస్వామివారు.** వారనుగ్రహించిన తత్త్వవిద్యావైశద్యంతోనే మన సంప్రదాయమార్గాన్ని నిష్కటకంచేస్తున్న మహనీయులు మన **శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారు.** న్యాయవేదాంత విద్వాంసులైన శ్రీగోపాలాచార్యస్వామివారి దివ్యస్మృతిని **'గోపాలోపాయన'** పురస్కార ప్రదానముఖంగా అనువత్సరస్మరణీయం చేస్తున్నారు మన స్వామివారు.

మనం ఈ సంవత్సరం ఈ పురస్కారాన్ని **"మధురవాక్ శిఖామణి" "అభినవ శ్రీశుక" "ఉపన్యాస దివాకర" "భాగవతామృతవర్షి" ఉ.వే శ్రీమాన్ సాతులూరి గోపాలకృష్ణమాచార్య స్వామి** వారికి సమర్పించుకుంటున్నాం.

ఈ సంవత్సరం ఈ పురస్కార సమర్పణం **భీమవరం పట్టణములో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం,** ఎ.స్.ఆర్.నగర్ నందు శ్రీ కొల్లా కృష్ణవేణి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు శ్రీకొల్లా రాజ్యలక్ష్మి నాగేశ్వరరావు (మథిర) గార్లు మరియు శ్రీ పుల్లకండం వెంకట నారాయణ–అన్నపూర్ణల జ్ఞాపకార్థం శ్రీ పుల్లకండం రమేష్ ఉమాదేవి దంపతులు సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమానికి **అల్లూరి అచ్యుత రామరాజు సూర్యసుబ్బలక్ష్మి దంపతులు** మరియు తోటకూర విజయగోపాలవర్మ (గోపి) రమ్య దంపతులు కావల్సిన ఏర్పాట్ల భాద్యతను స్వీకరించారు. ఇలాంటి సదవకాశాన్ని పట్టణవాసులు అందరూ సద్వినియోగ పరుచుకొని, ఆచార్య అనుగ్రహాన్ని పొందవలసినదిగా ఆహ్వానిస్తున్నాం!

జై శ్రీమన్నారాయణ !



# సమ్మాన్య పరిచయం

ఆంధ్రదేశంలో తమ ప్రవచనంచేత వేలాదిమంది శ్రోతలను అలరించి ప్రసిద్ధి వహించిన ఉభయవేదాన్త విద్వాంసులలో విశేషంగా మాననీయులు ఉ.వే. శ్రీమాన్ సాతులూరి గోపాలకృష్ణమాచార్య స్వామివారు. తమ తండ్రిగారైన వేంకటాచార్యులగారివద్దనే కావ్యశాస్త్రాదులు, సంప్రదాయ విషయాలు అధికరించి, ఉభయవేదాన్త ప్రవర్తకులైన శ్రీమాన్ ఉ.వే.ఎస్.ఎన్.సి. రఘునాథాచార్యస్వామివారి వద్ద శ్రీభాష్యాన్ని సాకల్యంగా అధికరించారు. శ్రీ ఉ.వే. శ్రీమాన్ తె.కం. గోపాలచార్యస్వామివారి వద్ద గీతాభాష్యాన్ని అధ్యయనం చేసి స్వామి మన్ననలను, విశేషప్రీతిని పొందారు. ఉ.వే. శ్రీమాన్ సాతులూరి వేంకటాచార్య స్వామి, నయనారమ్మ దంపతుల గర్భసుక్తిముక్తాఫలంగా ఆవిర్భవించిన స్వామి, తూర్పుగోదావరి జిల్లా సర్పవరం నివాసంగా కల్గిఉండి బి.కాం. పట్టభద్రతనుపొంది సింహాచలేశుని సన్నిధిలో హవల్దార్‌గా ఆలయవైదిక కృత్యాలను పర్యవేక్షించి స్వచ్ఛందంగా పదవీ విరమణచేశారు. మన ఉభయవేదాన్తాచార్యపీఠంచేత, ఇతరత్రా పలుసంస్థలచేత నిర్వహింపబడిన ఉభయవేదాన్త సభలలో బహుకాలంగా పాల్గొని పండితుల ప్రశంసలను అందుకొన్నారు.

ఆళ్వారుల శ్రీసూక్తులను రసఘనంగా శ్రోతృజన హృదయాల్లో నెలకొనేలా చేయగలిగిన ప్రవచన పాటవంతోపాటు శ్రీమద్భాగవతాన్ని హృదయదఘ్నంగా అనుభవించి కృష్ణలీలా వైభవాన్ని సప్తాహకార్యక్రమాల ద్వారా దేశపు నలుమూలలా ప్రచారం చేసిన ఘనత వీరికి దక్కుతుంది. దక్షిణదేశంలోని శ్రీరంగాది ప్రముఖ దివ్యస్థలాలతోపాటు, బృందావనం, నైమిశారణ్యం, హృషీకేశ్‌లాంటి పలు ఉత్తరదేశపు తావుల్లో తమ ప్రవచన పరిమళాలను గుబాళింపచేసిన ఘనులు వీరు.

తమ ప్రవచన వైభవానికి గుర్తింపుగా ఎన్నో సత్కారాలను పొందడమేకాక, "మధురవాక్ శిఖామణి, అభినవ శ్రీశుక, ఉపన్యాస దివాకర, భాగవతామృతవర్షి" మొదలైన ఎన్నో బిరుదాలను పొందిన మహనీయులు. శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి నిర్వహణలో జరిగిన ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ ఉ.వే. శ్రీమాన్ తె.కం. గోపాలచార్యస్వామివారి ప్రీతికి పాత్రులైన వీరికి ప్రతిసంవత్సరం ఉభయవేదాన్త విద్వాంసులకు సమర్పిస్తున్న "గోపాలోపాయనం" పురస్కారాన్ని ఈ సంవత్సరం భీమవరంలో 04.02.2016న జరిగే కార్యక్రమాల్లో శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామివారి కరకమలములద్వారా శ్రీమదుభయవేదాన్తాచార్యపీఠం సమర్పించి తృప్తి చెందుతున్నది. అనుకూలవతి అయిన ధర్మపత్నితో సత్సంస్కార సంపన్నమైన సంతానంతో కూడిన వీరి వైభవం మరింతగా లోకప్రియకరంకావాలని ఆశిస్తున్నాం.


**వివరములకు:**
ఎ. అచ్యుతరామరాజు 98491 99699
టి. గోపి 98665 99699

ఇట్లు
శ్రీమదుభయవేదాంతాచార్యపీఠం ట్రస్టు
08645 272929. సీతానగరం. ఆం.ప్ర.